మృత్యుంజయుడు

'సైన్యోద్యోగ పరిమితి అయిపోయింది. నువిప్పుడు నీ యిష్టం వచ్చిన చోటికి వెళ్ళి కాలం గడపొచ్చు' అని చెప్పి పాతిక సంవత్సరాల సర్వీసు నిండిన సిపాయిని సాగనంపారు. సిపాయి మనసులో అనుకున్నాడు, 'నేను యిరవయిఅయిదు సంవత్సరాలు ప్రభువువారి కొలువు చేశాను, కాని అందుకు చిహ్నంగా యిరవైఅయిదు దుంపముక్కలన్నా నాదగ్గర లేవు. మూడు ఎండిపోయిన రొట్టెముక్కలు మాత్రం ప్రయాణంలో కడుపు నింపుకుందుకని యిచ్చారు. ఇప్పుడు నేనేంచేసేట్టు? ...సరే, యింటికి వెడతాను, తల్లీ దండ్రీ ఎట్లా వున్నారో - వాళ్ళను కనిపెట్టుకునుంటాను, ఒకవేళ కర్మవశాత్తూ వాళ్లు చనిపోయినట్లయితే కాస్సేపు వాళ్ళ సమాధిపక్కనే కూర్చుని మనశ్శాంతి పొందుతాను—'

ఇట్లా అనుకుని సిపాయి యింటిముఖం పట్టాడు. నడిచాడు, నడిచాడు—రెండు రొట్టెముక్కలు తినేశాడు. వెళ్ళవలసిన దూరమయితే చాలానే వుంది. దారిలో బిచ్చగాడు కలిశాడు. 'ఈ కుంటివాడికి తినటానికేమన్నా పెడతావా, సిపాయి భాయీ' అనడిగాడు. సిపాయి తన దగ్గర మిగిలున్న మూడో రొట్టెముక్క ఆ ముసలి బిచ్చగాడికిచ్చేసి 'నేనెట్లాగో తంటాలు పడతాను. సిపాయివాడు యేదో మార్గాన తనను పోషించుకోగలడు, కాని యీ ముసలి - కుంటి బిచ్చగాడి మాటేమిటి?' అనుకున్నాడు.

పైపు ముట్టించి పొగవదులుతూ బయలుదేరాడు. నడవగా నడవగా ఒక కొలను అడ్డు వచ్చింది. కొలను గట్టున బాతులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. సిపాయి యెక్కుపెట్టి, మూడు బాతుల్ని చంపాడు. వాటిని పుచ్చుకుని రోడ్డంట నడిచి పట్టణం చేరుకున్నాడు. ఒక సత్రం దగ్గర ఆగి, యజమానిని పిలిచాడు: 'యిదుగో, మూడు బాతులు, బాగా

'విరించి'

వేయించి నా కొకటి వెయ్యి, నీ శ్రమకి నువ్వొకటి తీసుకో, నాకు భోజనంలోకి సారాయం సప్లయి చేసేందుకు నీకు మూడోది' అన్నాడు. భోజనం తయారయేంత వరకూ తన మూట పరుచుకు అరుగుమీద పడుకున్నాడు సిపాయి. ఒక గుక్కెడు సారాయం, ఒక ముక్క వేగిన బాతుమాంసం- ఆహా! యేం రుచి...ఫరవాలేదు, అనుకున్నాడు. తీరుబడిగా భోజనం చేస్తూ, సత్రపు మనిషిని అడిగాడు 'అదిగో, ఎదురుగా ఆ వీధిలో మేడ ఎవరిది నాయనా?'

'ఈ వూరికల్లా ధనికుడైన షాహుకారు ఆ మేడ తనకోసమని కట్టుకున్నాడు. కాని - దాన్లో వుందామని ఎంత కోరిగ్గా వుందో, అంతగా అతను దాన్లోకి పోలేడు'

'యేమి? ఎందుచేతా?'

'ఆ మేడలో దుష్టశక్తు లున్నవట! దెయ్యాలూ, భూతాలూ, పిశాచాలూ - బ్రహ్మరాక్షసులూను! రాత్రుల్లు అవి ఆ కొంపలో నానాగోలా చేస్తాయి. చీకటిపడ్డాక ఆ చాయలకు వెళ్ళటానికే జనం హడిలిపోతారు!'

సిపాయి - ఆ షాహుకారు యిల్లెక్కడో కనుక్కున్నాడు. 'వెళ్ళి ఓమాట మాట్లాడతాను. యీ విషయంలో అతనికి సహాయపడగలనేమో!' అనుకున్నాడు.

భోజనానంతరం అతను కాసేపు కునుకుపాట్లు పడ్డాడు. చీకటి పడుతూండగా, బజారుకు బయల్దేరి, షావుకార్ని కలుసుకున్నాడు: 'నేనో ప్రయాణికుడిని, మీ కొత్త యిల్లు ఖాళీగా వున్నదని విన్నాను. దాన్లో యీ రాత్రి గడుపుకుందుకు అనుమతించండి' అనడిగాడు.

షావుకారు 'నీ కేమన్నా మతి చలించిందా యేమిటయ్యా! లేక జీవితమంటే విరక్తి పుట్టిందా? యీ వూళ్ళో వెయ్యి కొంపలున్నాయి, యింకెక్కడన్నా ఆశ్రయం చూచుకో. నా కొత్తకొంపనిండా పిశాచాలు; వాటిని పారదోలటం ఎవరితరమూ కాదు' అన్నాడు.

'ఒకవేళ నేను వాటిని పారదోలగలనేమో! పిశాచాలు యీ ముసలి

సిపాయి ఆజ్ఞ శిరసావహిస్తాయేమో ఎవరెరుగుదు?'

'చాలమంది ధైర్యవంతులు ప్రయత్నించారు, కాని లాభం లేదు. పోయినేడు నీలాగే ఓ యాత్రికుడు వచ్చి రాత్రంతా ఆ మేడలోనే గడిపాడు. తీరా తెల్లవారేటప్పటికి మేమతని బొమికలు మాత్రమే చూడగలిగాం.'

'పాతికేళ్లు సిపాయి నౌకరీ చేశాను. అన్నిరకాల యుద్ధాలూ దండయాత్రలూ ఎరుగుదును. ఆ కథలన్నీ మీకు చెప్పటానికి యింకా బతికే వున్నాను కద! కనక, యీ పిశాచాల సంగతి నాకు వొదిలెయ్యండి.'

'సరే నీ యిష్టం. భయం లేదనుకుంటే వెళ్లు. వాటిని పారదోలితే నీకు బహుమానం యిస్తాను.

'నాకు కొన్ని కొవ్వొత్తులూ, వేగిన చెక్కలూ, ఉడికిన దుంపముక్కలూ - సాధ్యమయినంత పెద్దవి-యివ్వండి.'

'దుకాణంలోకి వచ్చి, నీయిష్టం వచ్చినవి యేరుకో' అన్నాడు షావుకారు.

సిపాయి యేరి కోరినవి పుచ్చుకుని కొత్త మేడలోకి వెళ్లాడు.

సరిగా అర్ధరాత్రికి, అకస్మాత్తుగా ఒక పెద్దకోలాహలం రేగింది. తలుపులు గట్టిగా కొట్టుకొంటున్నాయి. నేల వొణుకుతోంది. రణగొణధ్వనులతో నృత్యబృందం సాగింది. ఇల్లంతా గందరగోళంగా తయారయింది. సిపాయి మటుకు నిశ్చింతగా వేగిన చెక్కలు నములుతూ, పైపు తాగుతూ కూర్చున్నాడు. ఇంతలో తలుపు తెరుచుకుని ఒక పిశాచం ఆగదిలోకి తొంగిచూచింది. చూచిందే తడవుగా అరిచింది! 'ఇక్కడో మనిషున్నాడు, రండి, విందు చేసుకుందాం'

పిశాచాలన్నీ ఒకటి తరవాత ఒకటి పరుగెత్తుకొచ్చాయి. సిపాయి వున్న గదిగుమ్మందగ్గర నిలుచుని, అతన్ని తేరిపార చూస్తూ 'యితన్ని ముక్కలు ముక్కలు చేదాం. నమిలి మింగేదాం' అనుకుంటున్నాయి.

'అంత తొందర పడకండి మరి, మీలాంటివాళ్ళని బోలెడుమందిని చూచాను. మళ్లీ తలఎత్తుకు తిరక్కుండా తన్ని పంపించాను. మీ పీకలు నులిమేస్తాను' అన్నాడు సిపాయి. పిశాచాల నాయకుడు, యీ మాటలకు, గుంపులోంచి తోసుకు ముందుకు వచ్చాడు.

వచ్చి 'రా! అయితే మనం బలాబలాలు చూచుకుందాం' అన్నాడు.

'సరే, మీలో ఎవరైనాకానీ- రాయిని పట్టుకు పిండి, రసం తెప్పించగలరా?, అన్నాడు సిపాయి. ఓ పిశాచం వీథిలోకి వెళ్లి రాయిని లాక్కొచ్చింది.

'ఊ-కానీ, నీసత్తా చూదాం'

'ముందు మీరే ప్రయత్నించండి. నా వొంతు తరవాత!' అన్నాడు సిపాయి.

పిశాచాల నాయకుడు రాయిని నొక్కి అదిమాడు, చేతిలో చివరకు పిడికెడు యిసుక మాత్రం మిగిలింది. 'చూడు, మరి!' అన్నాడు సగర్వంగా.

సిపాయి తన సంచిలోంచి, తాను తెచ్చిన ఉడికిన దుంపముక్క తీశాడు. 'చూడు, యీ రాయి నువ్వు తెచ్చిన రాయికన్నా పెద్దది' అంటూ దాన్ని అదిమాడు. రసం ప్రవహించింది. 'చూశావా' అన్నాడు.

పిశాచాలు నిర్ఘాంతపోయినాయి.

'యిందాకటినించీ యేమిటి తింటున్నావు?'

'చెక్కలు. మీరు వీటిని నమలలేరు కూడాను!'

అంటూ సిపాయి పిశాచాల నాయకుడికి ఓ తుపాకిగుండు అందించాడు. నాయకుడు దాన్ని నోట్లో వేసుకున్నాడు ఎంత నమిలినా అది చదనవుతోందిగాని కొరుకుడు పడటమే లేదు. ఎదురుగా సిపాయి చెక్కలు నముల్తూ కూర్చున్నాడు. పిశాచాలు వెర్రిముఖాలు వేసుకుని చూడసాగాయి, అతనివైపు.

'మీ దగ్గర చాలా తమాషాలున్నాయని విన్నాను. మీరు చాలా పెద్దవాళ్ళుగాను, చాలా చిన్నవాళ్ళుగానూ అవగలరట కదూ! చీమ దూరేంత సందులోంచయినా మీరు దూరిపోగలరటగా!' అన్నాడు సిపాయి.

'అవును' అన్నాయి పిశాచాలు.

'అయితే, మీరందరూ కలిసి నా సంచిలో దూరిపోగలరేమో ప్రయత్నించండి.

పిశాచాలు సంచి అందుకుని ఒకళ్ళకన్నా ముందు మరొకళ్ళు హడావుడి పడుతూ అందులో దూరాయి. ఒక్క అరనిమిషంలో యిల్లంతా ఖాళీ అయింది. పిశాచాలు సంచిలో దూరిపోయాయి. సిపాయి దాని మూతి బిగించి, గట్టిగా కట్టేసి ఒక మూల పడేశాడు.

దైవలీల

మండ రామారావు

పూర్వం ఒకపెట్టెలోన
పాము ఒకటి ప్రవేశించె
ఆ గృహస్థు దాని చంప
ఆ రంధ్రము మూసివేసె
సర్పమందు చిక్కిపోయె
సందులేక విచారించె—

వారంరోజులు గడచెను
పాము తినగతిండి లేక
పడిపోయెను తికమకలు
కడపట్టెను ప్రాణములు
ఇక జీవుడు నిలవడని
నిరాశయే పొందెను—

ఆహారం ఎట దొరకక
ఆకలితో పలవరించు
తిండిపోతు ఎలుక ఒకటి
రంధ్రం చేసెను పెట్టెకు
తొందరగా ప్రవేశించె
అందేమున్నదో తెలియక—
తిండికోరకు వాచి వున్న
ఎండిపోయి వున్న పాము
భక్షించెను ఆ ఎలుకను
ప్రాణం కాపాడుకొనెను
జారుకొనెను చల్లగాను
చేరుకొనెను తన గృహమును.
ఆహారార్థము పోయిన
ఎలుకకు ప్రాణం పోయెను
చావసిద్ధమైన పాము
చక్క బ్రతికి బయటపడెను.
తరచి చూడ తెలియగలవు!
పరమేశ్వరు లీల లెన్నో—!

★ మృత్యుంజయుడు ★

'ఇక చిన్న నిద్ర తీస్తాను' అనుకుని పోల్జరు హుందాతనం వుట్టిపడుతూండగా నిద్రకు పడ్డాడు.

తెల్లవారగానే షావుకారు తన నౌకర్లను పిలిచి 'వెళ్ళి ఆ ప్రయాణికు డేమయాడో చూచిరండి. ఒక వేళ చనిపోయినట్లయితే, వాడి బొమికలన్నీ ఏరేయండి.'

వాళ్లు వచ్చి, పైపు నోట్లోపెట్టుకుని గదులన్నీ విశదీకరంగా పరిశీలిస్తున్న సిపాయిని చూచారు.

'సుదినం, సిపాయీ—నిన్ను సజీవంగా చూస్తా మనుకోలేదు. నీ బొమికలు యేరుకువెళ్ళేందు కొక పెట్టికూడా తెచ్చాం చూడు'—సిపాయి మందహాసం చేశాడు.

'వాటిపని అయిపోయింది, సరే, యీ సంచి కంసాలి దగ్గరికి తీసుకెళ్ళాలి. మీరు సాయంపట్టండి. యిక్కడికి చాలదూరమా?'

'ఎక్కువదూరం లేదు.'

వాళ్లంతా కలిసి పిశాచాలున్న సంచి కంసాలి దుకాణానికి మోసుకెళ్ళారు.

'యిప్పుడీ సంచి నిప్పుసెగని పెట్టి, సుత్తిదెబ్బలు కొట్టండి.'

కంసాలి, అతని దుకాణంలో వాళ్ళూ ఆపని కానిచ్చారు.

లోపల్నుంచి పిశాచాలు ఘోష పెడుతున్నాయి! 'మమ్మల్ని వొదిలెయ్యి సిపాయీ, పోనివ్వు' అని.

కంసాలి తనపని కానిస్తున్నాడు. సిపాయి 'యీ పిశాచాలకి బుద్ధి చెప్పాలి. యింకా గట్టిగా కొట్టండి ఊ' అంటున్నాడు.

'ఆ యింట్లో మళ్ళా కాలు పెట్టం. యింక యీవ్వారి చాయలకే రాం...మమ్మల్ని వొదిలితే, నీకు మంచి బహుమానంకూడా యిస్తాం' అని పిశాచాలు మొత్తుకుంటున్నాయి.

'ఇప్పుడు దారిలోకి వచ్చారు' అని సిపాయి, మూట బయటికి తీయించి, ముడులు విప్పి, ఒకటి తరవాత ఒకటిగా అన్ని పిశాచాలనీ బయటికి రానిచ్చారు కాని, నాయకుడిని మాత్రం వొదల్లేదు.

'మీరంతా వెళ్లి నాకిచ్చే బహుమానం పట్టుకరండి. అప్పుడు గాని మీ నాయకుడిని వదలను.'

సిపాయి పైపు తాగుతూండగా, వెనకాలనుంచి ఓ పిశాచం చేత్తో, పాత జేబుసంచి పట్టుకువచ్చి 'యిదిగో, నీకు బహుమానం—' అంది.

సిపాయి దాన్ని తీసుకుని ఎగాదిగా చూచి, తెరిచి చూచాడు—అంతా ఖాళీ!

'నన్నే ఎగతాళి చేస్తున్నావుగా! ఉండు, మీ నాయకుడికి యింకో మొత్తాదు యిస్తాం—' అన్నాడు కోపోద్రేకంలో.

యీమాటలకు సంచిలోంచి, నాయకుడు 'నన్ను కొట్టకు సిపాయీ, నేను చెప్పేది కాస్త శాంతంగా విను. నువు చూస్తున్నది వొట్టి పాత సంచి కాదు నాయనా, నీ కోరికల సంచి! యీ ప్రపంచంలో కల్లా అల్లాంటిది యిదొక్కటే. నీ మనసులో యేదేనా కోరుకొని, సంచిలో చూడు. నీవు కావలనుకున్నది కనిపిస్తుంది. ఒకటే ముక్క 'లోప

లికి రా—' అను, నువ్వు కావాలనుకున్నది సంచిలో సిద్ధిస్తుంది' అన్నాడు.

'నీమాటలు ఎంతవరకు నిజమో చూస్తాను' అని, సిపాయి మనసులో అనుకున్నాడు – సంచిలో మూడు సారా సీసాలు కావాలి! మనసులో యీముక్క అనుకోవడమే తడవుగా, మూడు సారా సీసాలూ లోపల కనిపించాయి.

సిపాయి సారాను అందరికీ పంచాడు. వరండాలో మూలం మీద నో పావురం కూర్చుంది. అతను కోరికల సంచి తెరిచి 'లోపలికి రా'అన్నాడు పావురం దానంతటదే కదిలి సంచిలో కూర్చుంది.

'నువ్వు చెప్పింది నిజమే. నువ్వు నిజాయితీగానే ప్రవర్తించావు. యిలాంటి సంచి మా బోటి ముసలి సిపాయికి అత్యంత అవసరం' అంటూ అతను సంచి విప్పి, పిశాచాల నాయకుడిని యివతలకు రమ్మన్నాడు. 'యిక నువ్వు వెళ్ళవచ్చు. కాని ఒక మాట గుర్తుంచుకో. తిరిగి నా కంట బడ్డావా, ఆ పైన జరిగేదానికి నన్ను అని లాభం లేదు—'

కనురెప్పపాటులో పిశాచాలు ఆగది ఖాళీ చేశాయి. సిపాయి తన కోరికల సంచీ తీసుకుని కంసాలి వాళ్ళకి గుడ్ బై కొట్టి షావుకారు దగ్గరికెళ్ళాడు.

'యిక మీరు నిర్భయంగా మీ నూతన గృహంలో ప్రవేశించవచ్చు. మిమ్మల్ని ఎవరూ ఏమీ చెయ్యలేరు' అన్నాడు.

ఈ వేడుక శుభకాలములో బిన్నీ స్పన్ సిల్కు చొక్కా
వేసుకుని ఎంతో దర్జాగా కనపడండి



పెళ్ళి కాలము వచ్చేసింది. ఎంతో మంది మిత్రుల యిళ్లలో శుభకార్యములు. బంధువులను చూచుటకు విరామము లేకుండా వెళ్లవలసివస్తుంది.

ఇది మీరు దర్జాగా కనపడవలసిన సమయము. బిన్నీవారి స్పన్ సిల్కు గుడ్డతో తయారైన ఒక నాజూకైన సిల్కు చొక్కా ధరించండి. దానిని ధరిస్తే మీకు ఎంతో సుఖముగా ఉంటుంది. మరియు మీ స్నేహితులు, బంధువులు దానిని నిశ్చయముగ మెచ్చుకుంటారు.

బిన్నీవారి సిల్కు చొక్కా గుడ్డ ఆశ్చర్యకరముగా తక్కువ ధరలో అసలైన సిల్కు యిచ్చే మెత్తదనము నిస్తుంది. అంత తక్కువలో అంత మంచి బట్ట బిన్నీవారు మాత్రమే యివ్వగలరు!

బెంగుళూరు వులెన్, కాటన్ & సిల్కు మిల్స్
కంపెనీ లిమిటెడ్

ఏజెంట్స్, సెక్రటరీస్ అండ్ ట్రెజరర్స్:
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

★ మృత్యుంజయుడు ★

షావుకారు అతనివంక నిశ్చేష్టుడైచూచాడు. ఎదురుగా మనిషి నించుని వుండగా, నమ్మకుండావుండగలగటం ఎల్లాగు?

సిపాయి జరిగిందంతా చెప్పాడు. షావుకారు నౌకర్లు దాన్ని ధ్రువపరిచారు.

'ఒకటి రెండు రోజులు నిదానించి మరీ ప్రవేశించటం మంచిది. ఆ దుష్టశక్తులు తిరిగీ రాకుండా ఉండాలిగదా!' అనుకున్నాడు షావుకారు.

ఆ సాయంకాలం తన నౌకర్లని పిలిచి 'యీ రాత్రికి మన క్రొత్త యింట్లో పడుకోండి. ఏదేనా ప్రమాదం తటస్థించినా, సిపాయి వుండనే వున్నాడు' అని చెప్పాడు.

ఆ రాత్రి వాళ్ళకు నిరపాయంగా గడిచిపోయింది. మూడో రాత్రి షావుకారు తనకి తానే అక్కడ-పడుకుని, యీ విషయం నిర్ధారించుకోవాలనుకున్నాడు. అంతా సక్రమంగా నడిచింది. చాలా ప్రశాంతంగా నిద్ర పట్టింది. ఆ తరవాత ఆ షావుకారు ఆ యింటికి బూజు దులిపించాడు, మళ్ళీ వెల్ల వేయించాడు. పెద్ద పెట్టున విందుచేశాడు. షావుకారు సిపాయిని గౌరవస్థానంలో కూర్చోపెట్టి తన ప్రియతమమైన అతిథిగా సత్కరించాడు.

విందంతా పూర్తయి, అంతా నిద్రలకు పోయేటప్పటికి తెల్లవారుజామయింది.

నిద్ర లేచాక, సిపాయి తను వెళ్లిపోటానికి సర్దుబాటు చేసుకుంటున్నాడు. షావుకారు అతన్ని మరో వారంపాటు తనతో వుండమని బలవంతం చేశాడు సిపాయి "క్షమించండి, యిప్పటికే చాల రోజులు వుండిపోయాను. యింటికి వెళ్ళిపోవాలి!" అన్నాడు.

షావుకారు, సిపాయి సంచినిండా వెండి నింపాడు. 'యేదో చేతనైన సహాయం' అన్నాడు.

కాని సిపాయి 'నాకు వెండి అవసరం లేదు. నేనా వొంటరిగాడిని. చెయ్యీ కాలూ యింకా సరిగానే వున్నాయి. నా బ్రతుకేదో నేను వెళ్లదియ్యగలను—' అని సెలవు పుచ్చుకున్నాడు.

అతనల్లా ఎంత దూరం వెళ్లాడో చెప్పడం కష్టం, చిట్టచివరికి తన స్వగ్రామం చేరుకొన్నాడు. కొండ పక్కన ఆ చిన్న గ్రామాన్ని చూస్తేనే అతనిమనసు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది. అడుగులు వడివడిగా వేయసాగాడు. 'ఆహా! ఎంత రమణీయంగా వున్నదీ ప్రకృతి! ఎన్నో నగరాలు పట్టణాలూ చూచాను కాని యిలాంటి స్థలం నాకీ విశాలవిశ్వంలో ఎక్కడా కనపడలేదు. ఉన్నవూరు...'

సిపాయి తన గుడిసె చేరుకున్నాడు. మెట్లు ఎక్కి తలుపు తట్టాడు. నడుము వొంగిన ముదిముసలమ్మ తలుపు తెరిచింది. సిపాయి ఆమె పాదాల ముందు వాలాడు. ముసలమ్మ తనకొడుకుని గుర్తు పట్టింది. ఆమె ఆనందానికి హద్దు లేకపోయింది.

'మీ నాన్న నీమాట పలవరిస్తూ పోయాడు. యీరోజు చూచే భాగ్యం ఆయనకు లేదు. అప్పుడే అయిదేళ్లు దొర్లిపోయాయి...' సిపాయి తల్లిని ఓదార్చాడు.

'యింక నీకేం ఫరవాలేదమ్మా! నీక్కావల్సినన్ని సదుపాయాలు చేస్తాను'

తన కోరికల సంచీ తెరిచి భోజన పదార్థాలు కావాలన్నాడు. రకరకాల తినుబడిసరుకులు వచ్చాయి.

'తినమ్మా, తిను-యింకా నీకేం కావాలన్నా తెప్పిస్తాను'—అ మర్నాడు అతను మళ్లీ తన కోరికల సంచీనిండా వెండి తెప్పించాడు. తరవాత పనిలోకి వెళ్లాడు.

ఇల్లు కొన్నాడు, ఆవునీ గుర్రాన్నీ...యింకా యింటికి కావల్సినవన్నీ కొన్నాడు. ఒక యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. సుఖంగా కాలం వెళ్లబుచ్చుతున్నాడు. అతని తల్లి, మనమళ్లనీ మనమరాళ్లనీ ఆడిస్తూ అంతులేని ఆనందాన్ని పొందుతోంది. ఈ రకంగా యేభైనిమిది—సంవత్సరాలు దొర్లిపోయాయి. ఒక రోజు సిపాయి జబ్బుపడ్డాడు. మూడురోజులపాటు తిండీ దాహం లేకుండా పక్కలో పడున్నాడు! పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారయింది. మూడోనాడు అతనికి మృత్యువు దగ్గరగా వొచ్చి, కత్తి ఝళిపిస్తూ తనవంక కోరచూపులు చూడటం కానవచ్చింది. మృత్యువు అన్నది: 'రా, నాయనా, సిపాయి. నిన్ను తీసుకెళదామనే వచ్చాను.'

'ఏమంత తొందరవచ్చిపడింది? యింకో ముప్ఫయి సంవత్సరాలపాటు నన్ను బ్రదకనీ-నా కొడుకులకూ కూతుళ్ళకూ పెళ్ళిళ్ళు చేసి, మనమళ్ల ముచ్చటకూడా చూడాలనుంది. ఆపైనవచ్చి తీసుకెళుదువు

గాన్లే, యిప్పుడప్పుడే నాకు చావాలని లేదు.'

'లాభం లేదు సిపాయి, మూడు గంటల విరామం అయినా యిచ్చేందుకు లేదు.'

'సరే, ముప్పై యేళ్లు వీల్లేదనుకుంటే, పోనీ మరో మూడు సంవత్సరాలు మాత్రం గడువివ్వు. నేను చెయ్యాల్సిన పనులింకా బోలెడు మిగిలిపోయాయి.'

'మూడు నిమిషాలు టైముకూడా యివ్వను' అని జవాబిచ్చింది మృత్యువు.

సిపాయి యింకేమీ వాదన పెంచలేదు. తన కోరికలసంచీ బయటికి తీసి 'లోపలికి పో' అన్నాడు. ఈ మాటలు అతని నోటివెంట వచ్చాయోలేదో అతనికి కొంత హుషారు కలిగినట్లయింది. ఎదురుగా నించునున్న మృత్యువు అక్కడ లేదు. సిపాయి కోరికలసంచివంక చూచాడు దాన్లో మృత్యువుకాక మరెవరు కూర్చునుంటారు?

సిపాయి సంచిమూత గట్టిగా బిగించాడు పక్కమీంచిలేచి రొట్టె ముక్క తిన్నాడు గ్లాసెడు సారాయం పట్టించాడు. యథాపూర్వంగా తయారయాడు. 'అయితే నువ్వు నేను చెప్పినట్టు వినవుగదూ! దాని ఫలితం నీకు యిక తెలిసి వస్తుందిలే!'

'నన్నేం చేయదల్చుకున్నావు?' మృత్యువు సంచిలోంచి అడిగింది.

'సంచి పోతున్నందుకు నాకు విచారంగానే వుంది. కాని యేం చెయ్యను? తప్పనిదై వచ్చింది. నిన్ను సంచిసహితంగా తీసుకెళ్లి మురికికాలవలో ముంచుతాను. నీ జీవితకాలంలో యీ సంచిలోంచి తప్పించుకోలేవు'

'నన్ను బయటికిపోనీ సిపాయీ, నువు అడిగినట్లు నీకు మూడేళ్ల ఆయుషు యిస్తాను-'

'ఆ భయమేమీ లేదు, నువు బయటికి రావులే!'

'మళ్ళీ ప్రార్థిస్తున్నా, నన్ను బయటికి రానిస్తే, నీకు ముప్ఫై యేళ్ళ ఆయుర్దాయం యిస్తాను.'

'సరే-ఒకషరతుమీద యితే నిన్ను యివతలకు రానిస్తాను. ఈ ముప్ఫై యేళ్లలో నువు ఎవరి ప్రాణమూ తియ్యటానికి వీల్లేదు-'

'నీకా వాగ్దానం యివ్వలేను, ఎవరి ప్రాణమూ తియ్యకుండా నేనెట్లా జీవించేది!' అన్నది మృత్యువు.

'కందమూలాలు తిని బతుకు యీ ముప్ఫైయేళ్లూ!'— మృత్యువేమీ బదులు పలకలేదు. కనక, సిపాయి దుస్తులు వేసుకుని బయలుదేరబోయాడు.

'సరే నువు నా మాట వినలేదు కనక, నిన్ను బురదగుంటలో ముంచటం కన్న నాకు గత్యంతరంలేదు.' ఈ మాటతో మృత్యువు నోరు తెరిచి 'సరే నీ యిష్టప్రకారమే కానీ- యీ ముప్ఫైయేళ్లలో నేను ఎవరి ప్రాణమూ తియ్యను. కందమూలాలమీదే ఆధారపడి వుంటాను. నన్నిక వొదిలెయ్యి-' అంది.

సిపాయి 'జాగ్రత్త, మోసం కోసం నాదగ్గర పనికిరాదు' అన్నాడు. ఊరి బయటికి తీసుకెళ్లి మృత్యువుని వదిలాడు 'పో, యిక, లేకపోతే-నా మనసు మారిపోతుంది మళ్లీ—'

మృత్యువు వేగంగా పారిపోయింది, అంతకంటే యేం చెయ్యగలదు కనక?

—జనం అంత సుఖంగా మరే



చర్మపు బాధలకన్నిటికీ

"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశినియై త్వరితంగా కురుపులలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది కురుపులు, గజ్జి, ఎగ్జిమా, స్కాబీస్, మొటిమలు, తామరం, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చుటలో అద్భుతంగా పని చేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధి చెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారాము జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.

క్కూడా లేదు. ఎవరికీ జబ్బన్న మాటే లేదు, చావు-సరేసరి-జనం దాని పేరే మర్చిపోసాగారు.

ఈవిధంగా ముప్ఫై సంవత్సరాలు దొర్లాయి.

ఈలోపల సిపాయి సంతానం పెద్దవాళ్ళయ్యారు. పెళ్ళిళ్లు చేసుకున్నారు. కుటుంబం పెద్దదయింది. అందరినీ జీవితంలో ఒక స్థాయికి తేవలసివచ్చింది. సిపాయికి క్షణం తీరిక లేదు. రోజంతా సుఖంగా గడిచిపోతోంది అతనుపట్టిందంతా బంగార మవుతోంది. జీవితం చక్రంలా దొర్లిపోతోంది. అతనికి మృత్యువువిషయమే స్ఫురణకు రావడం లేదు.

కాని ఒకరోజు మృత్యువుసాక్షాత్కరించింది.

'ఈ రోజుతో ముప్ఫై సంవత్సరాలు పూర్తయ్యాయి. నీకాలం తీరింది రా, సిపాయీ, నేను నీ కోసమే వచ్చాను—' అంది.

సిపాయి వాదనలోకి దిగలేదు.

'నేను సిపాయిని. మొదటి పిలుపుకే సిద్ధంగా వుంటాను. నా కాలం తీరిపోయినట్లయితే, ఏదీ శవపేటిక?—తీసుకురా."

మృత్యువు శవపేటిక తెచ్చి, మూత తెరిచింది. "లోపలికి పో, సిపాయీ—"

సిపాయి కొంౘదుకున్నాడు. "ఏపనయినా చెయ్యటమెలాగో ఎరుగుదువా? నువ్వు చెప్పగానే సిపాయివాడు అందుకు పోలేడు. మాకు సైన్యంలో కొత్తపనంతా సార్జెంటు నేర్పుతాడు. అతను ముందు నేర్పుతాడు, చేసి పెడతాడు. తరవాతమేం ఆ ప్రకారం చేస్తాం. నువ్వూ అలాగే చూపాలి.

దాన్లో పడుకోటం ఎల్లాగో ముందు నువ్వు నేర్పు—"

—మృత్యువు శవపేటికలో పడుకుంది. "ఇదిగో, యీప్రకారం పడుకోవాలి, సిపాయీ. కాళ్ళు జాపుకోవాలి. రొమ్ముమీద చేతులుంచుకోవాలి.

—సిపాయి యీ ముహూర్తం కోసరమే ఎదురుచూస్తున్నాడు. హఠాత్తుగా శవపేటికమూత వేసి గొళ్లెం బిగించాడు.

"నువ్వేపడుకో అట్లా-నాకిక్కడ హాయిగానే ఉంది" అంటూ శవపేటికను బండిలో వేసుకు వెళ్లి నదిలో పారేసి వచ్చాడు.

ఆ శవపేటిక నదీప్రవాహానికి కొట్టుకువెళ్లి సముద్రంలో కలిసింది. సంవత్సరాల తరబడి మృత్యువు సముద్రంలో తేలియాడుతోంది

తిరిగీ ప్రజలు కులాసాగావున్నారు. సిపాయిని పొగడుతున్నారు. సిపాయికూడ ముసలివాడు కాలేదు అతని మనమలూ, మనమరాళ్లూ పెళ్ళిళ్లు చేసుకున్నారు. అతను తన మునిమనమళ్ళనుకూడా జీవితంలో తర్ఫీదు చేస్తున్నాడు. ఇటు యింటిపనులతో అటు బయటిపనులతో అతనికి క్షణం తీరిక వుండటం లేదు. అయినా అతనెప్పుడూ అలిసిపోయినట్టు కనిపించడు.

ఒకసారి సముద్రంలో తుఫాను తటస్థించింది. సముద్రతరంగాలకు శవపేటిక కొండ కొనలకు డీకొన్నది వాటి ధాటికి మృత్యువు పెట్టె పగిలి బయటపడ్డది. అతికష్టంమీద తీరానికి చేరుకుని, ప్రాణం పోసుకుంది. నడిచేవోపిక రాగానే సిపాయి వున్న గ్రామానికి బయలు దేరింది. అతని పెరట్లో ధాన్యాగారనివుండి అతని ప్రాణాలను కబళిద్దామని దాని వూహ!

సిపాయి పొలానికి బయలు దేరుతున్నాడు గోనెసంచి బుజాన వేసుకున్నాడు. అతను బయటికి రాగానే మృత్యువు బయటపడి 'యీసారి నువ్వు నన్ను తప్పించుకోలేవు' అంది. సిపాయి ఒక నిమిషం పాటు భయపడ్డాడు. కాని వెంటనే కూడగొట్టుకుని - పోని ప్రయోజనంమాట అటుంచి, బెదిరించి చూదాం - అనుకున్నాడు. 'యీసారి నీకు సంచిలో దూరదామనుందన్న మాట! మురికిగుంటలు వాసన చూడాలనుంది కదూ?' అన్నాడు.

మృత్యువు సిపాయి బుజంమీదున్న కాళీసంచీమూచి నిలువెల్లా వణికింది యిదే కోరికలసంచి అని భ్రమిసి ఒకటే పరుగు లంకించుకుంది.

సిపాయి కంటపడకుండా పరిగెత్తటమే దాని లక్ష్యం! ఏమంటే, యీసారి అతని కంటపడితే, మురికిగుంటల్లో మునగక తప్పదు.

ఇక అప్పటినుంచీ, మృత్యువు ప్రజల ప్రాణాలను రహస్యంగానే వుండి తీసుకుపోతోంది.

సిపాయి మటుకు నిర్విచారంగా కాలం వెళ్లబుచ్చుతున్నాడు. జనాభిప్రాయంప్రకారం అతనింకా జీవించే వున్నాడు, యిప్పటికీ సుఖంగానే వున్నాడు. ★

('రష్యన్ జానపద సాహిత్యం'—నుంచి)